**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:233 | volume: 1, Issue:233 | సోమవారం 23 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00


## పశ్చిమాసియా పరిస్థితులపై సమీక్ష



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో దేశ ఇంధన భద్రతపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. పెట్రోలియం, ముడి చమురు, సహజ వాయువు, విద్యుత్, ఎరువుల రంగాలకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిని ఈ సమావేశంలో సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దేశానికి అవసరమైన ఇంధన సరఫరా ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు చర్చించారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం దేశంపై పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రధాని సూచించారు. ముడి చమురు, గ్యాస్ సరఫరా గొలుసు సజావుగా కొనసాగడం అత్యంత కీలకమని సమావేశంలో పేర్కొన్నారు. సరఫరా మార్గాలు సురక్షితంగా ఉండేలా, అవసరమైన నిల్వలు సిద్ధంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. లాజిస్టిక్స్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా చూడాలని సూచించారు. దేశవ్యాప్తంగా ఇంధన పంపిణీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యుత్, ఎరువుల సరఫరా వ్యవస్థలు నిరంతరంగా కొనసాగడం వ్యవసాయం, పరిశ్రమలకు కీలకమని తెలిపారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల మధ్య దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడకుండా ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని అధికారులు తెలిపారు. ప్రజలకు ఇంధన సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

## ప్రభుత్వ పాఠశాలలకే ప్రాధాన్యం



**సిద్దిపేట:** ప్రైవేటు పాఠశాలలపై ఆధారపడకుండా ప్రభుత్వ బడులను ఎంపిక చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సిద్ధిపేట జిల్లా నర్మెట్టలో నిర్వహించిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, విద్యా రంగంలో సమగ్ర మార్పులకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా వ్యవస్థను అభివృద్ధి చేసి, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు విద్యాసంస్థలకు మించిన స్థాయికి తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం మీట నొక్కి రాష్ట్రవ్యాప్తంగా రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేశారు. అదేవిధంగా నర్మెట్టలో నిర్మించిన ఆయిల్ పామ్ కర్మాగారాన్ని ప్రారంభించి రైతులకు అంకితం చేశారు. జిల్లాలో రూ.775 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు. ఈ చర్యలతో వ్యవసాయం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఊతమిస్తామని తెలిపారు. విద్యా రంగంపై ప్రత్యేకంగా స్పందించిన సీఎం, రాష్ట్రంలో లక్షకు పైగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని, 18 వేల ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా ప్రక్షాళన చేసే బాధ్యత తీసుకున్నామని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 'తెలంగాణ పబ్లిక్ స్కూల్స్'ను ప్రారంభించి, నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు సమగ్ర విద్య అందించనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ఉదయం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని కూడా ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, ఎంపీలు వేముల నరేందర్ రెడ్డి, రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతోందని నాయకులు పేర్కొన్నారు.

## శత్రుదేశాలు తప్ప మిగతా నౌకలకు అనుమతి




**టెహ్రాన్:** ఇరాన్ హోర్ముజ్ జలసంధి విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. శత్రుదేశాలకు చెందిన నౌకలు మినహా మిగిలిన దేశాల నౌకలను హోర్ముజ్ జలసంధి గుండా అనుమతిస్తామని ప్రకటించింది. డొనాల్డ్ ట్రంప్ 48 గంటల్లోగా జలసంధిని తెరవాలని హెచ్చరించిన కొద్దిసేపటికే ఈ నిర్ణయం వెలువడటం గమనార్హం. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి వేదికగా ఇరాన్ వెల్లడించింది. ఇప్పటి వరకు పూర్తిగా నియంత్రణలో ఉంచిన హోర్ముజ్ మార్గాన్ని ఇప్పుడు షరతులతో తెరవడం ద్వారా ఇరాన్ తన వైఖరిలో కొంత మార్పు చూపినట్లు కనిపిస్తోంది. శత్రుదేశాలతో సంబంధం లేని నౌకలకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టం చేసింది. ఇంటర్నేషనల్ మ్యారిటైమ్ ఆర్గనైజేషన్‌లో ఇరాన్ ప్రతినిధి అలీ మౌసావి మాట్లాడుతూ, హోర్ముజ్ గుండా ప్రయాణించే నౌకలు భద్రత పరంగా ఇరాన్‌తో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అవసరమైతే ఐక్యరాజ్యసమితితో కలిసి నౌకల రక్షణ చర్యలు చేపడతామని వెల్లడించారు. గల్ఫ్ ప్రాంతంలో నౌకాయాన సిబ్బంది భద్రతకు తమ దేశం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఉద్రిక్తతలకు శత్రుదేశాల దాడులే కారణమని ఇరాన్ ఆరోపించింది. ఫిబ్రవరి 28న జరిగిన అమెరికా దాడుల తర్వాత హోర్ముజ్ జలసంధిని మూసివేసినట్లు తెలిపింది. అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఈ మార్గంలో చమురు సరఫరా జరగనివ్వబోమని అప్పట్లో స్పష్టం చేసినట్లు గుర్తుచేసింది. దౌత్యపరమైన పరిష్కారానికే తమ మొదటి ప్రాధాన్యమని ఇరాన్ పేర్కొంది. అయితే ఉద్రిక్తతలు తగ్గాలంటే పరస్పర నమ్మకం అవసరమని తెలిపింది. తాజా నిర్ణయంతో గల్ఫ్ ప్రాంతంలో కొంత ఉపశమనం కలిగే అవకాశం ఉన్నప్పటికీ, పరిస్థితులు పూర్తిగా చల్లబడేందుకు ఇంకా సమయం పట్టే అవకాశముందని అంతర్జాతీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## విద్యుత్ రంగంలో స్వయం సమృద్ధి లక్ష్యం



**న్యూఢిల్లీ:** దేశాన్ని స్వయం సమృద్ధి, వికసిత భారత్ దిశగా నడిపించేందుకు విద్యుత్ రంగంలో చేపట్టాల్సిన చర్యలపై 'భారత్ ఎలక్ట్రిసిటీ సమ్మిట్-2026'లో విస్తృత చర్చలు జరిగాయి. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యుత్ రంగ భవిష్యత్ అభివృద్ధి, సామర్థ్యాల పెంపు, నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యాలపై చర్చించినట్లు తెలిపారు. దేశాన్ని ఆత్మనిర్భర్, వికసిత భారత్‌గా తీర్చిదిద్దడంలో విద్యుత్ రంగం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. శక్తి రంగంలో సంస్కరణలు, సాంకేతికత వినియోగం, మౌలిక సదుపాయాల విస్తరణపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని వివరించారు. తాను తెలంగాణలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పరిశ్రమలు, కార్మికులు విద్యుత్ సరఫరా కోసం తరచూ ఆందోళనలు చేసిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. అప్పట్లో విద్యుత్ కొరత ప్రధాన సమస్యగా ఉండేదని తెలిపారు. అయితే గత దశాబ్దంలో దేశం విద్యుత్ రంగంలో గణనీయమైన మార్పులు సాధించిందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసి, దేశాన్ని విద్యుత్ కొరతల నుంచి బయటపడే దిశగా తీసుకెళ్లామని కిషన్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం నిరంతర విద్యుత్ సరఫరా లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేసి, పరిశ్రమల అభివృద్ధికి మద్దతు అందించేలా చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వృద్ధిలో విద్యుత్ రంగం కీలకంగా మారుతుందని, సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని వెల్లడించారు.

## తెలంగాణలో నైపుణ్య విద్యలో సంస్కరణలు




**హైదరాబాద్:** తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను పెంచే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలని నిర్ణయం తీసుకుంది. దీంతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన అన్ని సంస్థలు ఒకే వ్యవస్థ కింద పని చేయనున్నాయి. ఈ మార్పుల వల్ల కోర్సుల రూపకల్పనలో పరిశ్రమల అవసరాలకు అధిక ప్రాధాన్యం లభించనుంది. విద్యార్థులు నేర్చుకునే నైపుణ్యాలు నేరుగా ఉద్యోగ అవకాశాలకు అనుసంధానం అయ్యేలా సిలబస్ రూపొందించబడుతుంది. దీని ద్వారా యువతకు దేశీయంగా, అంతర్జాతీయంగా ఉపాధి అవకాశాలు విస్తరించే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. గత ఏడాది ఆగస్టులో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ వర్సిటీకి, ఫ్యూచర్ సిటీలో 58 ఎకరాల్లో శాశ్వత క్యాంపస్ నిర్మాణం కొనసాగుతోంది. ఈ విలీన ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు ఏడాది సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సంస్కరణలతో తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను సొంతం చేసుకునే అవకాశాలు పెరుగుతాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఎఫ్-15 యుద్ధ విమానం కూల్చినట్లు ఇరాన్ ప్రకటన



**టెహ్రాన్:** ఇరాన్ శత్రు దేశానికి చెందిన ఎఫ్-15 యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు ప్రకటించింది. తమ దక్షిణ తీరానికి సమీపంలోని హోర్ముజ్ ద్వీపం వద్ద ఈ ఘటన జరిగినట్లు ఇరాన్ మిలిటరీ వెల్లడించింది. దీనికి సంబంధించిన వీడియోను కూడా విడుదల చేసింది. ఇరాన్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ శత్రు విమానాన్ని లక్ష్యంగా చేసుకుని విజయవంతంగా కూల్చివేసిందని పేర్కొంది. అయితే ఈ ప్రకటనను అమెరికా లేదా ఇజ్రాయెల్ ఇప్పటివరకు ధృవీకరించలేదు. దీంతో ఈ ఘటనపై స్పష్టత కోసం అంతర్జాతీయ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. ఆ విమానం అత్యవసరంగా ల్యాండ్ అయినట్లు అమెరికా వెల్లడించింది. అలాగే మార్చి 1న కువైట్‌లో జరిగిన ఫ్రెండ్లీ ఫైర్ ఘటనలో మూడు ఎఫ్-15 యుద్ధ విమానాలు కూలిపోయినట్లు సమాచారం. ప్రస్తుతం గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరాన్ ప్రకటనతో పరిస్థితులు మరింత సంక్లిష్టంగా మారే అవకాశముందని అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రంగాపురంలో ఉచిత వైద్య శిబిరం...



**పెబ్బేరు.మార్చి 22 (మన వార్త ప్రతినిధి)**గ్రామ అభివృద్ధి తో పాటు ప్రజల ఆరోగ్యమే ముఖ్యం ఆరోగ్యమే మహాభాగ్యం.ఆరోగ్యం చాలా అవసరం అందరూ ఆరోగ్యంగా ఉండాలి.అందులో మనం ఉండాలి అని రంగాపూర్ గ్రామ సర్పంచ్ హేమలత కృష్ణారెడ్డి సంకల్పించారు. గ్రామంలో అపోలో హాస్పిటల్,సరోజినీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, భారత్ కంటి హాస్పిటల్ వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.గ్రామంలోని వయోవృద్ధులు.వికలాంగులు చిన్నారులు.దూరప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేరని గ్రామంలోనే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించి ఈసీజీ, ఆర్తో (మోకాళ్ళ నొప్పులకు కీళ్ల నొప్పులకు నడుము నొప్పులకు సంబంధించిన).కంటి పరీక్షలు.బీపీ.షుగర్.దగ్గు జ్వరం తదితర జబ్బులకు సంబంధించి చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అపోలో హాస్పిటల్ సరోజినీ హాస్పిటల్ వారు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం సర్పంచ్ హేమలత కృష్ణారెడ్డి, డాక్టర్ భరత్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ఉచితంగా చికిత్స అందించడం మందులు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రతి గ్రామంలో ఇలా సర్పంచులు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించి గ్రామస్తులందరికీ ఉచిత వైద్యం అందే విధంగా చూడాలని కోరారు.ఆరోగ్యమే మహాభాగ్యం అని, ఆరోగ్యం చాలా అవసరమని, అందరూ ఆరోగ్యంగా ఉండాలని, అందులో మనం ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ డాక్టర్ రామిరెడ్డి, భరత్ కంటి పరీక్ష డాక్టర్ కృష్ణ, డాక్టర్ రాఘవేందర్.వార్డ్ మెంబర్లు.యువకులు.గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# సిద్ది ఐ కేర్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**-ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన....**

**బెజ్జంకి, మార్చి 22( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని వడ్లూర్ గ్రామంలో సిద్ది ఐ కేర్ వారి ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.



గ్రామస్తులతో పాటు చుట్టూ ప్రక్క గ్రామాల ఉచిత వైద్య శిబిరానికి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.అనంతరం వడ్లూర్ గ్రామ మాజీ సర్పంచ్ బాణాల నర్సింహారెడ్డి కుమార్తె డాక్టర్ జ్యోతి ఉచిత వైద్యంతో పాటు ఉచితంగా మందులు పంపిణి చేశామని,అవసరం ఉన్న వారికి కుడా కంటి అద్దాలు కుడా ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తన్నీరు శరత్ రావు ,మాజీ సర్పంచ్ బాణాల నర్సింహారెడ్డి, సర్పంచ్ పులి రమేష్,చెన్నడి సుధాకర్ రెడ్డి ,అన్నడి ఆనంతరెడ్డి, కసాని నర్సయ్య, రాసూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా అమ్మవారికి బోనాల ఊరేగింపు...



**చిన్న శంకరంపేట మార్చి 22 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో దుర్గామాత దేవాలయ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఉత్సవాలలో భాగంగా స్థానిక సర్పంచ్ కంజర్ల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహించారు, డప్పు చప్పుళ్ళు, పోతరాజుల విన్యాసాలు శివసతుల పూనకాల మధ్య అమ్మవారికి బోనాల ఊరేగింపు నిర్వహించారు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు, ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం పురస్కరించుకొని రెండు రోజులపాటు ఈ దేవాలయం వద్ద ఉత్సవాలు నిర్వహిస్తారు, ఈ సందర్భంగా నిర్వాహకులు జాల దాసు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు రోజులపాటు దుర్గామాత ఆలయం వద్ద ఉగాది పర్వదినం పురస్కరించుకొని ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని మొదటి రోజు బండ్లు రెండవ రోజు బోనాల ఊరేగింపు చేసుకోవడం జరుగుతుందని దేవాలయ అభివృద్ధి దాతల సహకారంతో చేయడం జరిగిందని, ఉత్సవాలు నిర్వహించేందుకు దాతల సహకారంతో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని అమ్మవారి కృపా కటాక్షాలతో ఈ గ్రామ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలంతా కూడా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ భానుప్రసాద్, హైదరాబాద్ సిఐ నగేష్, మాజీ ఎంపీటీసీ ఏమ వెంకటేశం, శ్రీనివాస్, వై బాబు, దుర్గపతి, నగేష్, తోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి తరలిన రైతులు...



**చిన్న శంకరంపేట మార్చి 22 ( మన వార్త ప్రతినిధి)** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని రైతులకు పెద్దపీట వేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ చిన్న శంకరంపేట మండల నాయకుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు, సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్టలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి చిన్న శంకరంపేట మండలంలోని వివిధ గ్రామాల నుండి వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాహనాలలో రైతులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రైతంగం వ్యవసాయాన్ని ఒక పండుగ లాగా జరగాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతు సంక్షేమం కోసం రైతుల కోసం పెద్ద పీట వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు భవిష్యత్తులో వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి రైతుకు ఉపయోగపడే వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై ఇస్తున్న వాటి గురించి తెలుసుకోవడం జరుగుతుందని, వ్యవసాయాన్ని ఒక యాంత్రికరణ పద్ధతిలో అధునాతన పద్ధతిని ఉపయోగించి తెలంగాణ రాష్ట్రం ఒక విత్తన భాండాగారంగా, దేశానికి అన్నం పెట్టే రైతన్న తెలంగాణ రైతన్న కావాలని దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని ఆయన తెలిపారు, సబ్సిడీపై అందజేస్తున్న పనిముట్లను రైతులు సద్వినియోగం చేసుకొని రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్‌కు బాల్య మిత్రుల ఘన సన్మానం



**పెబ్బేరు.మార్చి 22(మన వార్త ప్రతినిధి)**"అధికార హోదా తాత్కాలికమని,చిన్ననాటి స్నేహం శాశ్వతమని" మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వల్లపు రెడ్డి ఫంక్షన్ హాల్ లో శ్రీ ఎస్ఎస్సి 1986 - 87వ బ్యాచ్ చిన్ననాటి మిత్రుల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ కి ఘనంగా అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మిత్రులంతా కలిసి చైర్మన్ దంపతులకు గజమాల శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం జరిగిన సభలో మిత్రులు మాట్లాడుతూ.. తమలో ఒకరు మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతాయుతమైన పదవిని చేపట్టడం గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్ రోజుల్లోనే అక్కి శ్రీనివాస్ గౌడ్ నాయకత్వ లక్షణాలను ప్రదర్శించేవాడని, ఈ రోజు అదే పట్టుదలతో ప్రజలకు సేవ చేసే స్థాయికి ఎదగడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మిత్రులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని పాత జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ సరదాగా గడిపారు.

# తిమ్మాయపల్లిలో ఘనంగా పోచమ్మ తల్లీ బోనాలు



**బెజ్జంకి, మార్చి 21(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని తిమ్మాయపల్లి గ్రామంలో గ్రామ ప్రజలందరూ అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికీ బోనాలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలో వీధి విది గుండా ప్రతి ఒక్క ఇంటి నుండి మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని,శవసత్తుల పూనకాలు,పోతరాజుల విన్యాసాలతో పోచమ్మ తల్లి ఆలయానికి చేరుకొని మహిళలు భక్తి శ్రద్దలతో పోచమ్మ తల్లికి మొక్కులు సమర్పించుకొని,మహిళలు గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రజలందరూ అయూ ఆరోగ్యాలతో,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని,కాలనుగునంగా వర్షాలు సమృద్ధిగా కురవాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానబోయిన సత్తవ్వ -పోచయ్య, ఉపసర్పంచ్ శానగొండ పుషవ్వ, వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు, మహిళలలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**జహీరాబాద్, మార్చి 22 (మన వార్త):** రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి (30-35) మృతి చెందినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 22 ఆదివారం ఉదయం 5 గంటలకు హైవే పెట్రోలింగ్ విధుల్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ పి రంగయ్య జహీరాబాద్ పాత ఆర్టీవో చెక్ పోస్ట్ నుండి బీదర్ వెళ్లే ప్రధాన రహదారిపై పెట్రోల్లింగ్ నిర్వహితున్న సమయంలో, రైల్వే గేటుకు సమీపంలో బీదర్ వైపు నుండి జహీరాబాద్ వైపు నడుచుకుంటూ వస్తున్న ఒక వ్యక్తిని, వెనుక నుండి వచ్చిన ఏదో ఒక గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ వ్యక్తి తల చిధ్రమై, తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న జహీరాబాద్ పట్టణ ఎస్ఐ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని అంబులెన్స్ ద్వారా జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మర్చురిలో భద్ర పరిచారు. మృతుడి శరీరంపై బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు, వైన్ కలర్ షర్టు, కుడి చేతికి ఎరుపు, కాషాయం రంగు దారాలు ఉన్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఎస్ఐ, మృతుని వివరాలు తెలిసిన వారు జహీరాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

# ప్రమాదాలకు చెక్ ఎల్కతుర్తి పోలీసుల వినూత్న చర్య




**ఎల్కతుర్తి, మార్చి 22 మన వార్త ప్రతినిధి**ఎల్కతుర్తి మండలంలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఎల్కతుర్తి పోలీసులు ముందడుగు వేశారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేకంగా ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఎల్కతుర్తి నుండి కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండకు వెళ్లే ప్రధాన రహదారుల వెంట అలాగే ఎల్కతుర్తి సెంటర్ వద్ద ఈ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. డ్రైవింగ్ సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం, వేగ పరిమితులను పాటించడం, అలాగే వాహనాలకు సంబంధించిన అవసరమైన అన్ని పత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది అఖిల్, శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ చర్యతో ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడటంలో పోలీసులు తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

# సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జహీరాబాద్, మార్చి 22, (మన వార్త)**: జహీరాబాద్ మండల పరిధి పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే మాణిక్ రావు ప్రారంభించారు. గోవింద్ పూర్ లో 30 లక్షలతో, రాయిపల్లి డి లో 5 లక్షలతో, హుగ్గెల్లి తండా 5 లక్షలతో, అల్గోల్ 5 లక్షలతో, బుచినెల్లి 5 లక్షలతో, మొత్తం 50 లక్షల రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం గ్రామాల అభివృద్ధి కోసం రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వంటి సదుపాయాలు మరింతగా మెరుగు పరచడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తట్టు నారాయణ, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ పెంటా రెడ్డి, హోతి బి సర్పంచ్ మచ్చేందర్, గోవింద్ పూర్ సర్పంచ్ కవిత వెంకట్, రాయిపల్లి డి సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, హుగ్గెల్లి తండా సర్పంచ్ గేని బాయి, అల్గోల్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బుచినెల్లి సర్పంచ్ సునీత శ్రీనివాస్, చంద్రకాంత్ రెడ్డి, ప్రభాకర్, నాయకులు ఖలీల్, నర్సింలు, శేఖర్ పటేల్, విజయ్, గోవింద్ రెడ్డి, అబ్బాస్, ముభిన్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

# నీటి కోసం ప్రపంచం ఒక్కటైంది ప్రతి చుక్కే భవిష్యత్తు

**-చందానగర్‌లో వరల్డ్ వాటర్ డే సందర్భంగా భారీ అవగాహన కార్యక్రమం...**

**శేరిలింగంపల్లి, మార్చి 22 (వన వార్త ప్రతినిధి)** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఇండియా ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిధిలోని అపర్ణ హిల్ పార్క్ గేటెడ్ కమ్యూనిటీలో ఘనంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం మార్చి 22న జరుపుకునే వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. నీటి ప్రాముఖ్యతను ప్రజలకు వివరించేందుకు ర్యాలీలు, సదస్సులు, చర్చా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టారు.నీరు జీవానికి ఆధారం అనే నినాదంతో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని నీటి సంరక్షణపై తమ బాధ్యతను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా నిపుణులు మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు తగిన నీటి వనరులు అందించాలంటే ఇప్పటి నుంచే సంరక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా వర్షపు నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణ, నీటి వృథా నియంత్రణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అపర్ణ హిల్ పార్క్ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కట్ల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తాగునీటి కొరత రోజురోజుకీ పెరుగుతోందని, భవిష్యత్తులో నీరు అత్యంత విలువైన వనరుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పట్టణాల్లో భూగర్భ జలాల తగ్గుదల, గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరత వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయని పేర్కొన్నారు.ప్రభుత్వాలు నీటి సంరక్షణకు పలు పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, ప్రతి వ్యక్తి తన వంతు బాధ్యతగా నీటి వృథాను తగ్గించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఇండియా అధ్యక్షుడు ఎం. నరేంద్ర, కార్యదర్శి టి. కిరణ్, జాయింట్ సెక్రటరీ టీ. నాగరాజు, ఈసీ సభ్యులు శ్రవణ్, మన్మధ రెడ్డి, అనిల్ రెడ్డి, రంగనాథ్ తదితరులు మాట్లాడుతూ ప్రతి చుక్క నీరు అమూల్యం,దాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.మొత్తం మీద, ఈ ప్రపంచ నీటి దినోత్సవం కార్యక్రమం నీటి ప్రాముఖ్యతను మరోసారి గుర్తుచేస్తూ, ప్రకృతి వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరాన్ని స్పష్టంగా తెలియజేసింది..



## భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పీజేఆర్ స్టేడియంలో ఘనంగా రక్తదాన శిబిరం

**–బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్ పాల్గొనడం విశేషం...**

**శేరిలింగంపల్లి, మార్చి 22, (మన వార్త ప్రతినిధి)**శేరిలింగంపల్లి,నియోజకవర్గంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా పీజేఆర్ స్టేడియంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.స్టీఫెన్ మరియు వారి సన్నిహితుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో పలువురు యువకులు, సేవాభావంతో ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణాలర్పించిన మహానుభావుడు భగత్ సింగ్ వర్ధంతిని ఈ విధంగా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం గర్వకారణమని అన్నారు.భగత్ సింగ్ చేసిన త్యాగాల వల్లే మనం ఈరోజు స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. ఆయన జీవితం ప్రధాని నరేంద్ర మోదీ గారికి, తమలాంటి నాయకులకు స్ఫూర్తిదాయకమని చెప్పారు. భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.అలాగే రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ, ప్రతి సంవత్సరం కనీసం ఒకటి రెండు సార్లు రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అర్జున్, స్టీఫెన్, ప్రభాకర్, శివ, బంటి మరియు ఇతర కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు..




## విద్యార్థుల సమస్యలను వెంటనే తీర్చాలి

**–అక్రమ అరెస్టులతో మా యొక్క ఉద్యమాన్ని ఆపలేరు...**

**–ఎస్ఎఫ్ఐ బెజ్జంకి మండల కార్యదర్శి బొమ్మిడి సాయి కృష్ణ...**

**బెజ్జంకి, మార్చి 21(మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లాలో సిఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎస్ఎఫ్ఐ బెజ్జంకి మండల కార్యదర్శి బొమ్మిడి సాయికృష్ణనీ బెజ్జంకి పోలీసులు ముందస్తు అక్రమ అరెస్టు చేశారు.ఈ సందర్భంగా బొమ్మిడి సాయికృష్ణ మాట్లాడుతూ బడ్జెట్ లో విద్యా రంగానికి 15శాతం నిధులు కేటాయించాల్సి ఉండగా కనీసం 10 శాతం కూడా కేటాయించలేదనీ, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారని మండి పడ్డారు.రాష్టంలో విద్యను కార్పొరేట్ కబంధ హస్తాలలో పోయి మధ్య తరుగతి కుటుంబాలకు విద్యని దూరం చేస్తున్నారనీ,ప్రవేట్ స్కూల్ లు కాలేజ్ లు విచ్చలవిడిగా ఫీజులు పెంచుతున్న, ప్రభుత్వం ఫీజు నియంత్రించడంలో విఫలం అయిందనీ,అక్రమ అరెస్టులతో విద్యార్థుల కోసం చేస్తున్న మా ఉద్యమాన్ని ఆపలేరన్నారు.ఈ అక్రమ అరెస్టులు మాకు కొత్తేమీ కాదనీ నువ్వు ఎన్ని అరెస్టులు చేస్తే, ఇంకా రెట్టింపు ఉత్సాహంతో మరిన్ని ఉద్యమాలు చేస్తామని విద్యార్థుల పట్ల మా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, విద్యార్థులతో కలిసి పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేష్,బొణగం ప్రదీప్,భోషా ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం

**–డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క....**

**–భీమా కంపెనీల నుంచి డబ్బు ఇప్పించండి....**

**–అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం....**

**మధిర,మార్చి 22(మన వార్త):**అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని,బీమా ప్రకారం సొమ్ము వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు.ఆదివారం మధిర నియోజకవర్గంలో సుడిగాలిలా పర్యటించారు.అందులో భాగంగా మధిర మండలం ఆత్కూరులోని అగ్నిప్రమాదానికి గురైన శ్రీ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, మాజీ డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్,మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అగ్నిప్రమాద ఘటన జరిగిన సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు,మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులు నుంచి సమాచారం తీసుకున్నారు. అనంతరం కోల్డ్ స్టోరేజీలో ఘటనలో నష్టపోయిన మిర్చి బాధితులతో భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, శీతల గిడ్డంగిలో రికార్డు ప్రకారం ఉన్న మిర్చి సంబంధిత రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం బీమా ద్వారా అందించాలని అధికారులకు ఆదేశించారు.మధిర మార్కెట్ లో కూడా మిర్చి అమ్మకాలు,కొనుగోలు ఖమ్మం మాదిరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు.అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతంలో మళ్లీ మంటలు చెలరేగకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు పూర్తిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు.



## వంతెనకు ఉరి వేసుకున్న వృద్ధుడు వేరైనా తల మొండెం

**ఎర్రుపాలెం,మార్చి 22( మన వార్త):**ఎర్రుపాలెం మండలంలోని బనిగండ్లపాడు కట్టలేరు బ్రిడ్జికి ఉరి వేసుకొని వృద్ధుడు మృతి చెందిన ఘటన ఆదివారం జరిగింది.మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన యన్నం వెంకటరామిరెడ్డి (70) అనే వృద్ధుడు వ్యక్తిగత కారణాలవల్ల గ్రామ సమీపంలోని కట్టలేరు బ్రిడ్జి పైనుంచి తాడుతో మెడకు ఉరి బిగించుకుని ఒక్కసారిగా పైనుండి కిందకు దూకడంతో అతని బరువుకి మెడ తెగి తల నుంచి మొండెం తెగి కింద పడటంతొ అక్కడికక్కడే మరణించారు.పోలీసులకు ఘటనకు సంబంధించి విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి భార్య ఆదెమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ ఎర్రుపాలెం ఎస్ఐ రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.మృతునికి భార్య,ఒక కుమార్తె ఉన్నారు.




## ముఖ్యమంత్రి రైతు ఉత్సవాల సభకు తరలివెళ్లిన రైతులు...

**ఎల్లారెడ్డిపేట మార్చి 22: (మన వార్తా ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణపూర్ గ్రామం నుండి రైతులు ముఖ్యమంత్రి సభకు ఆదివారం తరలి వెళ్లారు ఈ సందర్భంగా మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా నిధులు విడుదల చేసే సమావేశానికి రైతులు ఆనందంగా వెళుతున్నారని అన్నారు రైతులకు ముఖ్యమంత్రి ఎక్కడ నష్టం జరగకుండా చూస్తున్నారని తెలిపారు రైతు భరోసా సాయం రైతులకు ఎంతో చేదోడు వాదోడుగా ఉంటుందని అన్నారు అలాగే సన్నవడ్లకు బోనస్ కూడా రైతులను ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగపడుతుందన్నారు రైతుబంధును ఒకవైపు అలాగే కొనసాగిస్తూ ఆయిల్ ఫామ్ పంట వైపు రైతులను మళ్ళించే దిశగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులంతా ఈ సమావేశానికి తరలి వెళ్తున్నారని అన్నారు రైతులతో పాటు మండల వ్యవసాయ శాఖ ఏఈఓ శ్రీశైలం ఉప సర్పంచ్ మధుసూదన్ రెడ్డి నాయకులు సిరిపురం మహేందర్ దొమ్మాటి రాజు జెల్ల గణేష్ తదితరులున్నారు



## పెద్దయ్య కు మొక్కులు చెల్లించుకున్న ముదిరాజ్ కులస్తులు

**కొడిమ్యాల, మార్చ్ 22,మన వార్త** కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామం బొల్లెం చెరువు కట్ట కింద ముదిరాజ్ కులస్తులు ఆదివారం పెద్దయ్య కు మొక్కులు చెల్లించుకున్నారు.ప్రతి సంవత్సరం ఉగాది తర్వాత పెద్దయ్య మొక్కులు చెల్లించుకోవడం అనవయితీ గా మారింది. ఈ సందర్భంగా బొల్లెం చెరువు కుల అధ్యక్షులు పసెడ్ల నర్సయ్య మాట్లాడుతూ,మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలం నుంచి 8 కిలో మీటర్ల దూరంలో అటవీ ప్రాంతంలో పెద్దయ్య దేవాలయం ఉంది. ద్వాపర యుగంలో పాండవులు అరణ్యవాసం చేసేటప్పుడు ఈ కొండల్లోనే తల దాచుకున్నారని ప్రతీతి. పెద్దయ్య అంటే ధర్మరాజు అందుకే పెద్దయ్య దేవుడిగా, గుట్టను పెద్దయ్య గుట్టగా పిలుస్తారని మా పెద్దలు చెప్తుండే వారు . భీముడు గోండుల ఆడపడుచు హిడింబిని వివాహం చేసుకోవడంతో ఈ ప్రదేశాన్ని పెండ్లి మడుగుగా పిలుస్తారాని తెలిపారు.అర్జునుని పేర అర్జుగూడ, గుట్టకు కొంత దూరంలో అర్జున లొద్ది నీటి గుండం ఉంది. సహ దేవుని పేర వెలిసిన సామగూడ ఉంది. దండేపల్లి నుంచి ఊట్ల వరకు వాహనాలలో వెళ్లడానికి రహదారి ఉంది. కానీ ఆ తరువాత 2 కిలోమీటర్ల మేర అడవిలో కాలినడకన ప్రయాణం చేయాలి.దట్టమైన అడవి, ఎత్తైన గుట్టలు, కోరిన కోర్కెలు తీర్చే అల్లుబండ, ఆకర్షణ గా నిలుస్తుంది.పూజారులు గుట్టపై నుంచి తెచ్చే రకరకాల ధాన్యం, ఆహ్లాద వాతావరణం ఇవీ భక్తులకు కొంగు బంగారంగా విలసిల్లుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో రాగం నరేష్,భైరి రాజు, పసెడ్ల నర్సయ్య, రాగం శంకర్, పాక మహేష్,భైరి లక్ష్మి రాజం, చొప్పరి లక్ష్మి రాజం,దండవేణి గంగయ్య, జిట్టావేణి వెంకటేష్, పాక సన్నీ, భైరి సంజీవ్,రాగం లక్ష్మి రాజం, భైరి దేవయ్య, దండవేణి కొండయ్య,గరిగంటి వెంకటి, దండవేణి లచ్చయ్య, గుమ్మడి దారి మల్లేశం, గుమ్మడి దారి మల్లయ్య పాల్గొన్నారు



## ఉమ్మడి ప్రయత్నం ఉద్యమ రూపంగా మారాలి

**మధిర, మార్చి 22( మన వార్త)**ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల పారిశుద్యం పై దృష్టి పెట్టి శుభ్రం చేయాలనే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పీహెచ్ సీ వైద్య సిబ్బంది లంకా కొండయ్య బృందం వినూత్నరీతిలో ప్రజా అవగాహన, ప్లాస్టిక్ నిరోధక చర్యలలో భాగంగా గ్రామీణ పట్టణ ప్రాంతంలో పలు ప్రదేశాలలో పర్యావరణ – పరి రక్షణకు కార్యక్రమం చేపట్టినారు.ప్లాస్టిక్ సంచుల కన్నా వస్త్ర సంచులు మిన్న" అంటూ ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డీ రామారావు మాస్ మీడియా సిబ్బంది ద్వారా కొండయ్య ఏర్పాటు చేసిన వస్త్ర సంచులను ప్రతి ఒక్కరు వాడాలి అని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.అదేవిధంగా మధిర పట్టణం స్థానిక టీవీఎం హైస్కూల్ నందు మార్నింగ్ వాక్ కు వచ్చిన వివిధ టీవీఎం వాకింగ్ క్లబ్ సభ్యులతో పాటు చదువుకునే వివధ స్కూల్స్ పిల్లల బాగాస్వామ్యం చేసి బావి తరాలను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ ను నివారించాలి అని కొండయ్య గోనె పట్టా సంచి ద్వారా టీవీఎం ప్రాంగణంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను విద్యార్థులతో కలిసి సేకరించి మున్సిపాలిటీ బండికి లోకి చేర్చడం జరిగింది.మహదేవపురం గ్రామం లో కాకతీయ కమ్మజన సేవా సమితి సభ్యులు గ్రామ పెద్దలు పుతుంభాక సుభాష్ వారి కూటింభికులు అదే విధంగా వాసిరెడ్డి వారి కూటింభికులు ఏ ఫంక్షన్ జరిగినా వారి ఇండ్లల్లో పురాతన పద్దతులు ద్వారా ఒక్క వస్తువు కూడ ప్లాస్టిక్ లేకుండా మట్టి పాత్రలు విస్తరాకులు (మోదుగు ఆకులు )ఎదురు బుట్టలు, తాటాకు బుట్టలు కొబ్బరి బొత్తలు తో చేసిన భోజనం టిఫిన్ ప్లేట్లు వాడకం పలువురు కీ ఆదర్శ శీ అని కొండ య్య వివరించారు.ఇలా ఎన్నో ప్లాస్టిక్లో ఆహారపదార్థాలను వాడటం మానవాళికి ఎంతో హాని అని గత 10 సంవత్సరాల నుండి వస్త్ర సంచులు, జూట్ సంచులు పంచి పెడుతున్నారు.ఏది ఏమైనా ప్రతి వక్కరు ప్లాస్టిక్ నివారణ కు కృషి చేసి పర్యావరణ పరి రక్షణ కు తొడ్పాట్ అందించాలని ప్రతి కుటుంబశీలో ఒక ఉద్యమం గా కార్యరూపం దాల్చి సమాజహితనకి కృషి చేయాలి అని వారు అన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల అరిగోస...

**ఎల్లారెడ్డిపేట, మార్చి 22: (మన వార్తా ప్రతినిధి)**కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు అరిగోస పడుతున్నారని పీఏసీఎస్ మాజీ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి విమర్శించారు. ఆదివారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరితో కలిసి మాట్లాడారు. రెండేండ్ల నుంచి రైతు భీమా విశయంలో ఎల్ఐసీ ప్రీమియం చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. యూరియా కోసం తెచ్చిన ఫర్టిలైజర్ యాప్‌తో నిరక్షరాస్యులు యూరియా దొరక్క అరిగోస పడుతున్నారని విమర్శించారు. రైతు రుణమాఫీ అని చెప్పి అరకొర రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని దుయ్యబట్టారు. సన్నవడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి దాన్ని కూడా తుంగలో తొక్కారని మండిపడ్డారు. వర్స కృష్ణహరి మాట్లాడుతూ ప్రభుత్వం మారి రెండున్నరేండ్లు గడిచినా పేద ప్రజలకు ఒరగబెట్టిందేమీలేదని చెప్పారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆరుగ్యారంటీల ఊసు లేకుండా అమలు చేయమనే సంకేతమిచ్చాడని విమర్శించారు. ప్రవేశపెట్టిన పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సొంత లాభం చేకూర్చేవిగా చూసుకుంటున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అందె సుభాశ్ మాట్లాడుతూ ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీ నిలబెట్టుకోలేదని రైతులు, ప్రజలకిచ్చిన హామీలను ఎగ్గొట్టేలా బడ్జెట్ ఉందని హామీలు అమలు చేయక పోతే ప్రజలతో కలిసి ఎక్కడికక్కడ నిలదీస్తామని నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. ఇక్కడ సర్పంచ్‌లు ఎన్గందుల నర్సింలు, అజ్మీరా తిరుపతినాయక్, అజ్మీరా రాజునాయక్, ఉపసర్పంచ్‌లు బందారపు బాల్‌రెడ్డి, మందాటి రాము, నాయకులు ఎడ్ల సందీప్, మురళీమోహన్, బట్టు రాజు, రాజునాయక్, సుధాకర్‌రావు, అందె సురేశ్, గుండాడి వెంకట్‌రెడ్డి, పందిర్ల పర్శరాములు, జుబేర్ లింగాల సందీప్ తదితరులు ఉన్నారు.





## పేద వర్గాల భవిష్యత్తు వేదికగా ఐక్య సంఘాన్ని మారుస్తాం

**మధిర, మార్చి 22( మన వార్త)**సమాజంలో వెనుకబడిన వర్గాలకు తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం అందించే సేవలు ఖురాన్ బోధనల స్ఫూర్తితోనే అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ అన్నారు.తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సేవా కార్యక్రమాన్ని రంజాన్ సందర్భంగా ఆదివారం పత్రికా విలేకరులకు ముజాహిద్– హుస్సేన్ వివరించారు.మహమ్మద్ ప్రవక్త బోధనలలో అహింసా,నీతి,సత్యం, ధర్మగుణాలతో జీవించాలని ప్రవక్త సూక్తులను ఆదర్శంగా తీసుకొని శాంతియుత లోక నిర్మాణం కోసం మూడేళ్ల కిందట ముస్లిం ఐక్య సంఘం స్థాపించబడిందని తెలిపారు.ధార్మిక సభలు ప్రజలకు దోహదపడ్డాయి.తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం స్థాపించిన తర్వాత సమాజంలో శాంతి,మనిషి నైతిక విలువలను పెంపొందించడానికి ఖమ్మం,మధిర,ఎర్రుపాలెం, ఇంకా జిల్లాలో అనేక చోట్ల ధార్మిక సభలు ఏర్పాటు చేసి దేశంలో వివిధ రాష్ట్రాల నుంచి ఆధ్యాత్మిక గురువుల్ని పిలిపించామని ధార్మిక సభల ద్వారా గురువులు వారి బోధనలు ప్రజలకి వినిపించారని తెలిపారు.ప్రజల మధ్య సోదరభావానికి ఐక్యతకి సంఘం ఏర్పాటు చేసిన ధార్మిక సభలు ప్రజలకు దోహదపడ్డాయని అని తెలిపారు.అలాగే ఆధ్యాత్మిక కోసం శాంతి కేంద్రాలుగా మధిర నియోజకవర్గంలో బోనకల్లు మండలం ముష్టికుంట, మధిర మండలం లోని దెందుకూరు,ఎర్రుపాలెంలో ఐక్య సంఘం మసీదులు నిర్మించిందని తెలిపారు.చదువుల్లో రాణించే వెనకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులను గుర్తించిన ఐక్య సంఘం ఆర్థిక తోడ్పాటు అందించిందన్నారు.ముస్లిం వర్గాలకు చెందిన మహిళలు,పురుషులకు వైద్యం కోసం ఆర్థికగా సంఘం వారికి అండగా నిలబడిందని తెలిపారు.అలాగే ప్రజా సేవ చేయాలనే భావనతో ఉన్న నిరుపేద మైనారిటీ యువతకు,మహిళలకు తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం వారికి అండగా ఉండి రాజకీయంగా ప్రోత్సహించిందని తెలిపారు.రంజాన్ సందర్భంగా రూ 16 లక్షల విలువైన రంజాన్ తోఫా రంజాన్ పండుగని పురస్కరించుకొని మధిర నియోజకవర్గ వ్యాప్తంగా కుల మతాలకతీతంగా ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో 16 లక్షల రూపాయల విలువైన రంజాన్ తోఫా కిట్లు అందించామని,అలాగే ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేశామని తెలిపారు.సమాజం పట్ల సామాజిక బాధ్యత పట్ల తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం కట్టుబడి పనిచేస్తుందని,వెనుకబడిన పేద వర్గాల భవిష్యత్తుకి ఐక్య సంఘాన్ని వేదికగా మారుస్తామని తెలిపారు.



## కాంగ్రెస్ పాలనలోనెరవేరిన సొంతింటి కల: సర్పంచ్ జీవన్ రెడ్డి



**కొడిమ్యాల : మార్చ్ 22 మన వార్త ప్రతినిధి** నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇళ్ళు అనేది ఒక కల, ఆ కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారం తో నెరవేర్చుకున్నాం అని కొడిమ్యాల ఇందిరమ్మ ఇళ్ళు లబ్ధిదారులు మొగిలి చైతన్య – నాగరాజు కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు, ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళు నిర్మాణం పూర్తి కాగా ఆదివారం గృహప్రవేశం చేశారు అట్టి కార్యక్రమంలో కొడిమ్యాల గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో కొడిమ్యాలగ్రామంలో 70 ఇండ్లు మంజూరు చేసుకొన్నామని రాబోవు రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం అని తెలిపారు సంక్షేమ కార్యక్రమాల అమలులో వెన్నంటి నిలుస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి కృతజ్ఞతలు తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి...**
**-మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్....**



**మధిర, మార్చి22( మన వార్త)**విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ,ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, దయాలసిస్ సెంటర్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,డ్యూటీలో లేని వైద్యులు, ఇతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు హాజరు సంబంధించి రెగ్యులర్ గా రిపోర్ట్ తనకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి రెగ్యులర్ గా వస్తున్న ఓపి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన లక్ష్మయ్య కుటుంబానికి అండగా జనని ఫౌండేషన్



**కల్వకుర్తి.మార్చి 22 మన వార్త ప్రతినిధి** కలకొండ గ్రామంలో నక్కరికంటి లక్ష్మయ్య కొద్ది రోజుల నుంచి అనారోగ్యం బాగాలేక హైదరాబాదులో ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమంగా మారడంతోవైద్యులుఇంటికితీసుకెళ్ళమని చెప్పడం జరిగింది లక్ష్మయ్య కుటుంబ సభ్యులు వారం రోజుల క్రితం ఇంటికి తీసుకొచ్చి వారికి ట్రీట్ మెంట్ ఇప్పించడం జరిగింది.రాత్రి 2 గంటలసమయంలోనక్కరికంటిలక్ష్మయ్య తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న జనని ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ మృతుడులక్ష్మయ్య ఇంటి దగ్గరికి వెళ్ళి కుటుంబాన్ని పరామర్శించి లక్ష్మయ్య మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు అధైర్య పడవద్దని ధైర్యం చెప్పి ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తను ఉంటానని భరోసా కల్పించి తన జననీ ఫౌండేషన్ తరపున తక్షణసాయంగా మృతుడు లక్ష్మయ్య భార్యకు 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కలకొండ గ్రామంలో ఆపద వస్తే చాలు వినిపించే పేరు జననీ ఫౌండేషన్ చైర్మన్ చింతపల్లి వెంకటయ్య గౌడ్ అని ఏలాంటి పదవి లేకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేసే వ్యక్తి చింతపల్లి వెంకటయ్య గౌడ్ అని మృతుడు లక్ష్మయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబర్ రంజి నాయక్. సరోజ లక్ష్మణ్ నాయక్.మంగళ సునీత నారయ్య. డొంకిసాయిలు. నాయిని నాగేష్. నాగిళ్ల మాసయ్య. బచ్చమోని మల్లేష్ యాదవ్. బూరెల సుమన్ గౌడ్. సముద్రాల దుర్గయ్య. నాయి నిఎల్లయ్య. గోరంట్ల శ్రీశైలం.బూరెల శేఖర్. నక్కరికంటే అంజి. తాండ్ర మల్లేష్. కలకొండ మాజీ ఉపసర్పంచి. నకరికంటి లక్ష్మమ్మ తదితరులు పాల్గొనడం జరిగింది

## వెంకటాపూర్‌లో తీరిన నీటి సమస్య –నూతన బోర్ ఏర్పాటు



**రామయంపేట మార్చి 22( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని 2వ వార్డులో వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టారు. ప్రముఖ సంఘ సేవకుడు వెంకుగారి రాజిరెడ్డి ఆధ్వర్యంలో కొత్త బోర్ తవ్వించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.వేసవిలో ప్రతి సంవత్సరం తాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు నూతనంగా బోర్ వేయడంతో ఉపశమనం లభించనుంది. గతంలో యాదవ సంఘం వద్ద నూతన బోర్ ఏర్పాటు చేసి నీటి సమస్య పరిష్కారానికి రాజిరెడ్డి కృషి చేసిన విషయం గ్రామస్తులు గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు రాజిరెడ్డి ని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు.

## నీటి దాహాన్ని తీర్చిన సర్పంచ్ మల్లు గారి పద్మ

**-11 వార్డు లో కొత్త బోరు మోటర్ ఫిట్టింగ్...**

**గంభీరావుపేట మన వార్త ప్రతినిధి మార్చి22** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ 11వ వార్డులో మార్కండేయ దేవాలయం పరిధిలో తీవ్ర నీటి కొలత ఉన్నందున వారి కష్టాలని తెలుసుకొని వార్డు సభ్యులు దేవసాని కృష్ణ సర్పంచ్ మల్లు గారి పద్మ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే స్పందించి నిరుపయోగంలో ఉన్న బోరు బావిలో మోటర్ పంప్ సెట్ ను గ్రామపంచాయతీ నిధులతో వేసి నీటి కష్టాలను తీర్చారు సర్పంచ్ మల్లు గారి పద్మ మాట్లాడుతూ ఎండాకాలం ఉన్నందున నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు వార్డు నీటి కష్టాలను తీర్చినందుకు వాళ్లు సభ్యులు సర్పంచ్ మల్లు గారి పద్మ గారికి గ్రామపంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి గారికి వార్డు సభ్యులు దేవసానికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు

## అన్నంపల్లి గ్రామంలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం



**-భూక్య జంపన్న సేవలకు ప్రజల ప్రశంసలు...**

**ములుగు జిల్లా మార్చి22 మన వార్త ప్రతినిధి** ములుగు జిల్లా అన్నంపల్లి గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో, శారద హాస్పిటల్ సహకారంతో డాక్టర్ ప్రశాంత్ నేత్రత్వంలో డాక్టర్ ల బృందం డాక్టర్ రవళి నవీన్ చందన స్టాఫ్ నర్సి, పవన్ ,నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరం గ్రామంలో విశేష స్పందనను రాబట్టింది. ఈ శిబిరంలో సుమారు 240 మంది గ్రామస్తులు పాల్గొని వైద్య సేవలను పొందారు. బీపీ, షుగర్ తదితర పలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు పరిమితంగా ఉండటంతో ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేసింది. కార్యక్రమం ద్వారా భూక్య జంపన్న మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. పదవి లేకపోయినా ప్రజల సమస్యలను అర్థం చేసుకుని ముందుండి సేవలు అందించడం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. గ్రామస్థుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ స్వయంగా శిబిరం నిర్వహించడం ఆయన ప్రజల పట్ల ఉన్న కట్టుబాటును వెల్లడిస్తోంది. గ్రామస్తులు మాట్లాడుతూ, తమ గ్రామంలో ఇంత పెద్ద ఎత్తున ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఇదే తొలిసారి అని, భూక్య జంపన్నలాంటి నాయకులు ఉంటే గ్రామాల అభివృద్ధి సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ఉచితంగా మందులు అందించడం, వైద్యుల సేవలను అందుబాటులోకి తీసుకురావడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే వేలాది మందికి సహాయం అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ గ్రామానికి వెళ్లి ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. మొత్తానికి, ఈ వైద్య శిబిరం ద్వారా భూక్య జంపన్న ప్రజానాయకుడిగా మరోసారి తన ముద్రను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జంపన్న తో పాటు రాజ్ కుమార్ ,భూక్య కళ్యాణ్ నాయక్ , సతీష్ గారు, స్వామి అఖిల్ గారు, పోరిక బాలు ,మంగు గణేష్ పోరిక వంశీ శిరీష్ గ్రామ పెద్దలు యువకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమం



**ఎల్లారెడ్డిపేట మార్చి 22 :(మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ 24 గంటల శిక్షణ శిబిరం మండల కేంద్రంలో జరుగుతుంది .. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ బీజేపీ అంటేనే ఒక క్రమశిక్షణ గల పార్టీ అలాగే కార్యకర్తలు కూడా ఒక నిబద్ధత కార్యకర్తలు క్రమశిక్షణ గల కార్యకర్తలు కేవలం బిజెపి సిద్ధాంతం తోటి నడుస్తారు కాబట్టి. అందుకే రెండు ఎంపీ సీట్ల తోటి ప్రారంభమైన బిజెపి ఈరోజు భారతదేశంలోనే అత్యంత ప్రజా ధారణ పొందినది పార్టీగా ఈ దేశంలో ఒక బలమైన పార్టీగా ఈరోజు అవతరించిందంటే అది కేవలం క్రమశిక్షణతో కాబట్టి క్రమశిక్షణ గల మన పార్టీ బిజెపి పార్టీని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి గారు జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి గారు సీనియర్ నాయకులు గరిపెల్లి ప్రభాకర్ గారు మండల ప్రధాన కార్యదర్శులు నంది నరేష్ కృష్ణ హరి సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు, రోగులకు అన్నదానం



**కల్వకుర్తి. మార్చ్. 21. మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలో నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న లయన్స్ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమంలో విభిన్నమైన రీతిలో ముందుకు సాగుతున్న లయన్స్ క్లబ్ కల్వకుర్తి మరో సేవా కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించింది. మండు వేసవిలో వృద్ధులు ఆకలికి ఇబ్బంది పడకుండా ఉండాలని సంకల్పంతో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. సాయి మందిర్ ఆవరణలో వృద్ధులకు, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు అండగా ఉండేందుకు వచ్చే బంధువులకు అన్నప్రసాదాన్ని అందించారు. 200 మందికి అన్నదానం చేశారు. క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కల్మిచర్ల రమేష్ చిన్న కుమారుడు సాయి తేజ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుల్లపల్లి శ్రీధర్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ గుబ్బా కిషన్ సభ్యులు పాల్గొన్నారు.

## వాసవి మాత పారాయణంకు తరలి వెళ్లిన మహిళలు...



**చిన్న శంకరంపేట మార్చి 22 ( మన వార్త ప్రతినిధి)** గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు పర్యవేక్షణలో భాగంగా తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న 25 వేలమంది గొంతుకులతో జరిగే శ్రీ వాసవి మాత పారాయణ మహోత్సవానికి చిన్న శంకరంపేట మండలం నుండి ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు, ఎల్బి స్టేడియంలో నిర్వహిస్తున్న ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి చిన్న శంకరంపేట మండల ఆర్యవైశ్య మహిళలే కాకుండా జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు, వాసవి మాత కృప కటాక్షాలతో ప్రజలంతా కూడా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు వాసవి మాత పారాయణముకు తరలి వెళ్లిన మహిళలు తెలిపారు.

## డంపింగ్ యార్డ్ తరలించాలి..

**- ప్రజల ఆరోగ్యమైన లక్ష్యం...**
**- పదవులు అనుభవించిన నాయకులు ముఖం చాటేసారు. ..**
**- సబ్బని వెంకట్ సామాజిక కార్యకర్త ...**

**జమ్మికుంట//హుజురాబాద్,మార్చి 22( మన వార్త ప్రతినిధి):**హుజురాబాద్ క్లబ్ లో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని సిర్సపల్లిలో ఏర్పాటు చేసే డంపింగ్ యార్డ్ పై సామాజిక వ్యక్త జెన్వాక్ట్ కంపెనీ వైస్ చైర్మన్ సబ్బని వెంకట్ తీవ్రంగా ధ్వజమెత్తారు. డంపింగ్ యార్డ్ తరలించాలి, రాజకీయ నాయకులు ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేయాలి తప్ప, పదవులే లక్ష్యంగా పని చేయకూడదని హితవు పలికారు. ఈ ప్రాంతంలో పదవులు అనిపించిన నాయకులు అందరికీ, అనుభవిస్తున్న నాయకులందరికీ ప్రజలకు పర్యావరణంలో ఉప్పు చేపడుతుందని తెలుసు అయినప్పటికీ కూడా నిర్లక్ష్య వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ తరలింపుపై మొట్టమొదటిగా దిక్కర స్వరం వినిపించి, మా ప్రాంతానికి ముప్పు చేకూర్చకుండానే ప్రతి ఒక్క నాయకునికి తెలిపిన మా ప్రాంత బిడ్డ సబ్బని వెంకట్ కు మేమంతా అండగా ఉంటామని మా ప్రాంతం నుంచి డంపింగ్ యార్డ్ తరలించే వరకు మా పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమం లో సిర్సపల్లి సర్పంచ్ పోల్సాని రామ రావు,మాజీ సర్పంచ్ ఎడ్ల విజయ్ కుమార్,రాజపలీ సర్పంచ్ మల్లన,కందుగుల మాజీ ఉప సర్పంచ్ బెల్లి రాజయ్య, మాందాడి పల్లి సర్పంచ్ ఎల్లయ్య, రిటైర్డ్ టీచర్ పలకాల ఈశ్వర్ రెడ్డి తదితరులతోపాటు నియోజవర్గం నుండి వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## శ్రీ సీతారాముల కల్యాణానికి కోటి గోటి తలంబ్రాలు..

**జమ్మికుంట, మార్చి 22( మన వార్త ప్రతినిధి);**కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం గ్రామం లో అపర భద్రాదిగా పేరుగాంచిన ఇల్లంతకుంటశ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామదాసు భక్త మండలి చెల్పూరు వారు ఈనెల 27 శ్రీరామనవమి రోజు ఇల్లందకుంట దేవాలయంలో జరగబోయే శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం కొరకు కోటి గోటి తలంబ్రాలు సమర్పించారు. శ్రీరామదాసు భక్త మండలి చెల్పూరు జయశంకర్ భూపాలపల్లి వారు అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి సేంద్రియ పద్ధతిలో పలుమార్లు పూజలు జరిపి పండించిన వరి ధాన్యాన్ని భక్తులతో అత్యంత నియమ నిష్ఠలతో గోటితో ఒలిపించి గత పది సంవత్సరాలుగా భద్రాచలం ఇల్లందకుంట సీతారాముల కల్యాణానికి గోటి తలంబ్రాలు సమర్పిస్తున్నారుఆ రామయ్య సేవలో ఈసారి కూడా ఇల్లందకుంట ఆలయ చైర్మన్ సమక్షంలో ఆలయ వేద పండితులకు తలంబ్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో రామదాసు భక్త మండలి సభ్యులు తిరుపతి, రేగూరి కిరణ్ రెడ్డి, అంకిరెడ్డి, రవి, బైరగాని, జైపాల్, వేణు, సింగ్, రంగాచారి, పద్మజ, జ్యోతి, పద్మ, సువర్ణ పాల్గొన్నారు





## వేసవిలో ఆరోగ్యానికి సహజ రక్షకుడు!




**-ఫ్రిజ్ నీటికి బదులుగా సంప్రదాయ ఎంపిక...**
**-సహజ వడపోతతో శుభ్రమైన నీరు...**
**-శరీరానికి చల్లదనం, శక్తి అందించే పానీయం...**

**డెస్క్,** వేసవి కాలం ప్రారంభమయ్యే సరికి ఎండల తీవ్రత పెరిగి శరీరానికి నీటి అవసరం అధికమవుతుంది. ఈ సమయంలో చాలామంది ఫ్రిజ్‌లోని చల్లటి నీటిని తాగేందుకు ఆసక్తి చూపుతారు. అయితే అతిగా చల్లటి నీరు తాగడం వల్ల గొంతు నొప్పి, జలుబు వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా పూర్వకాలం నుంచి ఉపయోగిస్తున్న మట్టి కుండ నీరు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. మట్టి కుండలో ఉండే సూక్ష్మ రంధ్రాలు నీటిని సహజంగా వడపోస్తాయి. ఈ ప్రక్రియలో నీటిలోని మలినాలు తగ్గి, హానికర బ్యాక్టీరియా నియంత్రణలో ఉంటుంది. ఫ్రిజ్ నీటిలా అత్యంత చల్లగా కాకుండా, కుండ నీరు సహజ ఉష్ణోగ్రతకు అనుగుణంగా చల్లబడుతుంది. అందువల్ల గొంతు సమస్యలు, శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. దీనివల్ల శరీరం సులభంగా ఈ నీటిని స్వీకరిస్తుంది మట్టి కుండ నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గ్యాస్, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. వేసవిలో ఎండల వల్ల తగ్గిపోయే శక్తిని తిరిగి పొందడంలో ఇది సహాయపడుతుంది. అలాగే శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను సమతుల్యం చేయడంలో కూడా ఇది ఉపయోగకరంగా ఉంటుంది. మట్టిలో ఉండే ఖనిజాలు నీటిలో కలవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. వేసవిలో చెమట వల్ల వచ్చే చర్మ సమస్యలను తగ్గించడంలో కూడా కుండ నీరు సహకరిస్తుంది. శరీరంలో నీటి శాతం సమతుల్యం కావడం వల్ల అలసట తగ్గి ఉత్సాహం పెరుగుతుంది. కాబట్టి వేసవిలో ఫ్రిజ్ నీటి కంటే మట్టి కుండ నీటిని తాగడం ఆరోగ్యానికి మేలు చేస్తుందని వైద్యులు సూచిస్తున్నారు.

## ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి దివ్య చరిత...




**జమ్మికుంట,ఏప్రిల్ 22 ( మన వార్త ప్రతినిధి ):**భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం తరువాత కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ఇల్లందకుంట మండల పరిధిలోని అపర భద్రాదిగా పిలవబడే శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయనికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. సాధారణంగా ఏ ఆలయంలోనైనా సీతారామ లక్ష్మణులు హనుమంతుడి సమేతంగా నిలుచున్న స్థితిలో భక్తులకు దర్శనం ఇస్తారు. కానీ ఇల్లందకుంట మండల కేంద్రంలోని రామాలయంలో రాతిగుట్ట మధ్యలో శేషతల్పం నీడన స్వామి వారు పడుకుని ఉన్నట్లుగా సీతమ్మ పాద సేవ చేసినట్లు లక్షణుడు వింజామర విసురుతున్నట్లుగా కనిపిస్తారు. ఉత్సవ మూర్తులకు పుట్టుమచ్చలు సైతం ఉండటం మరో విశేషం. ఉత్సవ విగ్రహాలను స్వయంగా శ్రీరాముడే కంసాలి రూపంలో వచ్చి చెక్కారని భక్తుల విశ్వాసం. ఇల్లందకుంట క్షేత్రానికి 100 ఏళ్ల చరిత్ర ఉంది. ఇల్లంద అంటే చెట్టు పేరు కుంట అంటే పల్లం అని అర్థం త్రేతా యుగంలో శ్రీరామచంద్రుడు తండ్రి దశరథుడి ఆజ్ఞను పాటించి సీత లక్ష్మణులతో కలిసి శ్రీ రాముడు అరణ్యవాసానికి బయలుదేరారు. రాముడు సీత లక్ష్మణుడు అరణ్యవాసం చేస్తూ ఇళ్ళందకుంట ప్రాంతానికి వచ్చి 13 రోజులు గడిపారు.ఆ సమయంలో దశరధుడి మరణ వార్త శ్రీరాముడు విని ఇక్కడి ఇల్లంద వృక్షానికి సంబందించిన ఇల్లంద గింజలతో రాముడు తండ్రి సార్థ కర్మలు చేశారని కథనం ఉంది.


శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానము-ఇల్లందకుంట

**క్రమేణ ఇల్లందకుంటగా మార్పు..**అరణ్యవాసం సమయంలో దండకారణ్యమైన ఇల్లంద వృక్ష ఛాయలో రాతి గుహ పై సీతారామచంద్ర స్వాములు వెలియడంతో గ్రామానికి క్రమేణ ఇల్లందకుంట పేరొచ్చిందని భక్తులు చెబుతుంటారు. అరణ్యవాసంలో భాగంగా చుట్టుపక్కల గ్రామాలకు శ్రీరాముల పల్లె, లక్ష్మాజిపల్లి సీతంపేట, లక్ష్మన్నపేట, రామన్న పల్లె, సిరిసేడు అనే పేర్లు వచ్చాయని పెద్దలు చెబుతుంటారు.



**బ్రహ్మోత్సవాలు..**ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్ర స్వామి దేవాలయంలో 13 రోజులపాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి.

కళ్యాణికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించబడతాయి.మొదటి రోజు స్వామివారి ఉత్సవమూర్తులను గ్రామ దేవాలయం లోని ప్రధాన దేవాలయానికి ప్రవేశం జరుగుతుంది. రెండవ రోజు నుండి 13 వ రోజు వరకు రక్షాబంధన్, పుణ్యా వచనం అంకురార్పణ ధ్వజారోహణం సీతారాముల కళ్యాణ మహోత్సవం శేషవాహన సేవా,పట్టాభిషేకం గరుడ వాహన సేవ,బండ్లు తిరుగుట, సూర్య రథోత్సవం చంద్ర రథోత్సవం ఊరేగింపు కలిశాభిషేకం నాగవల్లి ఏకాంత సేవ తో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.



శ్రీ స్వామి వారి కోనేరు (పుష్కరిణి)

**కళ్యాణ మహోత్సవం..**సీతారాముల కళ్యాణ మహోత్సవానికి దేవాలయాన్ని సుందరంగా తీర్చిదిద్ది అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. కళ్యాణాన్ని తిలకించడానికి 50 వేలకు పైగా వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు.కళ్యాణం అనంతరం భక్తులకు మహ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా భారీ బందోబస్తు, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు.స్వామి వారిని దర్శించిన భక్తులు కోరికలు తీరగానే ఇల్లంద వృక్షానికి ముడుపులు కడతారు. ఈ దేవాలయంలో ఏటా వందల సంఖ్యలో వివాహాలు జరుగుతాయి.


చంద్రరథోత్సవము (పెద్దరథం)

**ఈ నెల 25 నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలు..** పరాభవ నామ సంవత్సర చైత్ర శుద్ధ సప్తమి తేది 25 బుదవారం రాత్రి 7 గంటలకు శ్రీ స్వామివారు బాహ్యమందిర ప్రవేశం. చైత్ర శుద్ధ అష్టమి 26 గురువారం రాత్రి 7 గంటలకు విశ్వక్సేనారధన, రక్షాబంధనం, అంకురార్పన, అగ్నిప్రతిష్ఠ.తేదీ 28 చైత్ర శుద్ధ నవమి శుక్రవారం ఉదయం 10 గంటలకు ద్వజారోహణం, ఉదయం 11 గంటలకు ఎదుర్కోలు, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం.తేదీ:29 చైత్ర శుద్ధ దశమి శనివారం ఉదయం 11 గంటలకు పట్టాభిషేకం, స్వర్ణపుష్పార్చన, సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వోత్సవం, రాత్రి 8 గంటలకు శేషవాహన సేవ. చైత్ర శుద్ధ ఏకాదశి తేది 29 ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వోత్సవం, రాత్రి 8.30 గంటలకు గరుడసేవ, భక్తుల మొక్కుబడుల సేవలు ప్రారంభం. చైత్ర శుద్ధ ద్వాదశి తేది 30 సోమవారం సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వోత్సవం, రాత్రి 8.00 గంటలకు హన్మంతసేవ. చైత్ర శుద్ధ త్రయోదశి తేది 31 మంగళవారం సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వోత్సవం, రాత్రి 8 గంటలకు గజవాహన సేవ, రాత్రి 9 గంటలకు సదస్యము.

## కలబందతో చర్మం, జుట్టుకు సహజ సంరక్షణ...



**డెస్క్,** చర్మం, జుట్టు సంరక్షణలో సహజ పదార్థాలకు మళ్లీ ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ క్రమంలో కలబంద ఒక అద్భుతమైన సహజ ఔషధంగా నిలుస్తోంది. మొటిమలు, మచ్చలు తగ్గించడం నుండి జుట్టుకు తేమను అందించడం వరకు అనేక ప్రయోజనాలు కలబందలో ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే అనేక సౌందర్య ఉత్పత్తుల్లో కూడా దీన్ని విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. కలబందలో విటమిన్లు ఎ, సి, ఈతో పాటు ఖనిజాలు, ఎంజైమ్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మాన్ని కాంతివంతంగా మార్చడమే కాకుండా, జుట్టును బలంగా, మెరిసేలా ఉంచడంలో సహాయపడతాయి. వారానికి ఒకసారి కలబందను ఉపయోగించడం ద్వారా పొడిబారిన చర్మం, జుట్టు సమస్యలు తగ్గుతాయని నిపుణులు సూచిస్తున్నారు. ఇది జుట్టుకు తేమను అందించి చిక్కుబడకుండా చేస్తుంది. కలబందను ఉపయోగించడానికి ముందుగా ఆకులోని పచ్చటి పొరను తొలగించి లోపల ఉన్న గుజ్జును తీసుకోవాలి. ఈ జెల్‌ను ముఖానికి అప్లై చేసి సుమారు 30 నిమిషాల తర్వాత కడిగితే మొటిమలు, మచ్చలు తగ్గడమే కాకుండా చర్మం మృదువుగా మారుతుంది. తేనె లేదా పసుపు కలిపి ఫేస్ మాస్క్‌గా ఉపయోగిస్తే చర్మంలో వాపు తగ్గి సహజ కాంతి పెరుగుతుంది. రాత్రిపూట నేరుగా అప్లై చేస్తే చర్మం మరింత సాఫ్ట్‌గా మారుతుంది.జుట్టు సంరక్షణలో కూడా కలబంద కీలక పాత్ర పోషిస్తుంది. కలబంద జెల్‌ను కొబ్బరి నూనె లేదా ఆముదంతో కలిపి హెయిర్ మాస్క్‌గా ఉపయోగిస్తే జుట్టు లోతుగా కండిషన్ అవుతుంది. ఇది చుండ్రు, జుట్టు రాలడం వంటి సమస్యలను తగ్గించి జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. తల చర్మాన్ని శాంతపరచడం, జుట్టును దృఢపరచడం వంటి ప్రయోజనాలు కూడా కలబందలో ఉన్నాయి. అయితే ఏదైనా చర్మ సమస్యలు ఉంటే వైద్యుల సలహా తీసుకుని ఉపయోగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## వార్ ప్రభావం ఏప్రిల్ 1 నుంచి విమాన టిక్కెట్లు పెరుగుతాయి!



**హైదరాబాద్,** మధ్యప్రాచ్య ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతల ప్రభావం ఇప్పుడు భారత విమానయాన రంగంపై స్పష్టంగా కనిపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరగడంతో ఎయిర్ టర్బైన్ ఇంధన ధరలు కూడా భారీగా పెరిగాయి. దీంతో ఏప్రిల్ 1 నుంచి విమాన టిక్కెట్ ధరలు పెరగనున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ వెల్లడించింది. ప్రతి నెలా మొదటి తేదీన ఎయిర్ టర్బైన్ ఇంధన ధరలను సవరించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 1న జరిగే సవరణలో పెరుగుదల ప్రభావం స్పష్టంగా కనిపించే అవకాశముందని అధికారులు తెలిపారు. విమానయాన సంస్థల మొత్తం నిర్వహణ ఖర్చుల్లో సుమారు 40 శాతం వరకు ఇంధన వ్యయమే ఉండటంతో, ధరలు పెరగడం సంస్థలకు పెద్ద భారంగా మారింది. ఈ పరిస్థితిలో ఎయిర్ ఇండియా, ఇండిగో, ఆకాశ్ ఎయిర్ వంటి విమానయాన సంస్థలు ఇప్పటికే ఫ్యూయల్ సర్‌ఛార్జ్ విధించడం ప్రారంభించాయి. ఈ సర్‌ఛార్జ్ టిక్కెట్ ప్రాథమిక ధరకు అదనంగా వసూలు చేయబడుతుండటంతో ప్రయాణికులపై అదనపు భారం పడుతోంది. ప్రయాణికులపై ప్రభావం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు మంత్రిత్వ శాఖలతో కలిసి విమానయాన సంస్థలతో చర్చలు జరుపుతోంది. ముఖ్యంగా మధ్యప్రాచ్య దేశాలకు విమాన సర్వీసులు నిరంతరంగా, సురక్షితంగా కొనసాగడం ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. మొత్తంగా చూస్తే, అంతర్జాతీయ చమురు మార్కెట్‌లో ఏర్పడిన అస్థిర పరిస్థితులు దేశీయంగా విమాన ప్రయాణ ఖర్చులను పెంచుతున్నాయి. రాబోయే రోజుల్లో టిక్కెట్ ధరలు మరింత పెరిగే అవకాశముండటంతో ప్రయాణికులు ముందుగానే ప్రణాళికలు చేసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

## ముగ్గురు ఉన్నతాధికారుల తొలగింపు కారణం ఇదే!




**హైదరాబాద్,** దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ భారీ వివాదంలో చిక్కుకుంది. పెట్టుబడిదారులకు ప్రమాదకర బాండ్లను తప్పుడు విధంగా విక్రయించడం, అలాగే విదేశీ శాఖలో కస్టమర్ ఆన్‌బోర్డింగ్ ప్రక్రియలో తీవ్రమైన లోపాలు బయటపడటంతో బ్యాంక్ ముగ్గురు ఉన్నతాధికారులను తొలగించింది. తొలగించబడిన వారిలో సంపత్ కుమార్, హర్ష్ గుప్తా, పాయల్ మంధ్యాన్ వంటి కీలక అధికారులు ఉన్నారు. ఈ వ్యవహారం గత ఏడాది నుంచే విచారణలో ఉండగా, అంతర్గత పరిశీలనలో అనేక కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ప్రత్యేకంగా ఏటీ1 బాండ్ల విక్రయం విషయంలో పెద్ద ఎత్తున లోపాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది అధికారులు పెట్టుబడిదారులకు సరైన ప్రమాద వివరాలు తెలియజేయకుండా ఈ బాండ్లలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించినట్లు తేలింది. అంతేకాకుండా విదేశీ డిపాజిట్లను మార్గం మళ్లించి ఈ పెట్టుబడులు చేయించినట్లు కూడా సమాచారం. ఇంకా దుబాయ్‌లోని డీఐఎఫ్‌సీ శాఖలో కస్టమర్ నమోదు ప్రక్రియలో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో నియంత్రణ సంస్థ డీఎఫ్‌ఎస్‌ఏ కఠిన చర్యలు తీసుకుని, కొత్త కస్టమర్లను చేర్చుకోవడం, కొత్త వ్యాపారాన్ని ప్రారంభించడం వంటి కార్యకలాపాలపై నిషేధం విధించింది. విదేశీ ఖాతాదారులకు సరైన విధానాలు పాటించకుండా సేవలు అందించడం, పెట్టుబడి సలహాల్లో నిర్లక్ష్యం వంటి అంశాలు ఈ వివాదానికి కారణమయ్యాయి. యూఏఈ, బహ్రెయిన్ వంటి దేశాల మధ్య క్రాస్-బోర్డర్ లావాదేవీల విధానం కూడా నియంత్రణ సంస్థల దృష్టిని ఆకర్షించింది. ఈ ఘటనతో బ్యాంకింగ్ రంగంలో పారదర్శకత, పెట్టుబడిదారుల భద్రతపై మళ్లీ చర్చ మొదలైంది. అయితే తమ వ్యవస్థ బలంగా ఉందని, అన్ని నిబంధనలను కచ్చితంగా పాటిస్తున్నామని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ యాజమాన్యం స్పష్టం చేసింది.

### ఆన్‌లైన్ చెల్లింపులకు కొత్త నిబంధనలు

## జాగ్రత్తగా ఉండండి!




అంటే ఒక్క పాస్‌వర్డ్ లేదా ఓటీపీతో సరిపోదు.. కనీసం రెండు దశల్లో ధృవీకరణ పూర్తిచేయాల్సి ఉంటుంది. బ్యాంకులు, కార్డు నెట్‌వర్క్‌లు, ఫిన్‌టెక్ సంస్థలకు ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేసిన ఆర్బీఐ.. పాస్‌వర్డ్, పిన్, ఓటీపీ, ఫింగర్‌ప్రింట్, ఫేస్ గుర్తింపు వంటి పద్ధతులలో కనీసం రెండు విధానాలు తప్పనిసరిగా ఉపయోగించాలని స్పష్టం చేసింది. ఇందులో ఒకటి డైనమిక్‌గా (ప్రతి లావాదేవీకి మారేది) ఉండాలి. కొత్త నిబంధనల ముఖ్యాంశాలు: అన్ని డిజిటల్ లావాదేవీలకు రెండు దశల ధృవీకరణ తప్పనిసరి ఒక వెరిఫికేషన్ డైనమిక్‌గా ఉండాలి మోసాలు జరిగితే బాధ్యత సంబంధిత సంస్థలపైనే ఉంటుంది రిస్క్ ఉన్న లావాదేవీలకు అదనపు తనిఖీలు అవసరం అక్టోబర్ 1, 2026 నుంచి అంతర్జాతీయ లావాదేవీలకూ ఇదే విధానం అమలు ఇటీవల యూపీఐ వంటి డిజిటల్ చెల్లింపు విధానాలు విస్తరించడంతో పాటు, ఫిషింగ్, సిమ్ స్వాప్, మాల్వేర్ దాడులు కూడా పెరిగాయి. ఓటీపీ ఆధారిత వ్యవస్థలో ఉన్న లోపాలను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త భద్రతా వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు నిపుణులు చెబుతున్నారు. ఇకపై ఆన్‌లైన్ పేమెంట్స్ చేసే ప్రతి వినియోగదారు మరింత అప్రమత్తంగా ఉండాలి. కొత్త నిబంధనలతో లావాదేవీలు కొంచెం సమయం తీసుకున్నా, భద్రత మాత్రం గణనీయంగా పెరగనుంది.

## టాటా క్యాపిటల్‌కు భారీ పన్ను నోటీసు




**ముంబై,** ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ టాటా క్యాపిటల్కు ఆదాయపు పన్ను శాఖ నుంచి భారీ డిమాండ్ నోటీసు అందింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రీఅసెస్మెంట్ ప్రక్రియలో భాగంగా ముంబై పన్నుల అధికారులు రూ. 413.18 కోట్ల డిమాండ్‌ను జారీ చేశారు. అయితే ఈ డిమాండ్‌లో గణన దోషాలు ఉన్నాయని సంస్థ స్పష్టం చేసింది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 143(3)తో పాటు సెక్షన్ 147 ప్రకారం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు కంపెనీ తెలిపింది. 2026 మార్చి 20న ఈ ఆర్డర్ జారీ కాగా, మరుసటి రోజు దానిని డౌన్‌లోడ్ చేసుకున్నట్లు వెల్లడించింది. మొత్తం డిమాండ్‌లో రూ. 202.72 కోట్ల వడ్డీ కూడా చేర్చినట్లు సమాచారం. ఈ రీఅసెస్మెంట్ అసలు టాటా క్యాపిటల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్కు సంబంధించినదిగా సంస్థ పేర్కొంది. ఈ సంస్థ 2023 ఏప్రిల్ 1న టాటా క్యాపిటల్‌లో విలీనమైంది. గతంలో టీసీఎఫ్‌ఎస్‌ఎల్ టీడీఎస్, టీసీఎస్, అడ్వాన్స్ ట్యాక్స్ రూపంలో రూ. 225.89 కోట్లు చెల్లించిందని, కానీ అసెసింగ్ అధికారి కేవలం రూ. 16.36 కోట్లను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారని వివరించింది. దీంతో రూ. 209.52 కోట్ల మేర ట్యాక్స్ క్రెడిట్ లోపం ఏర్పడిందని, దానిపై పొరపాటున భారీ వడ్డీ కూడా లెక్కించారని సంస్థ తెలిపింది. ఈ లెక్కలు పూర్తిగా తప్పు అని, చట్టపరంగా ఈ డిమాండ్ నిలబడదని టాటా క్యాపిటల్ ధీమా వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో గణనలోని లోపాలను సరిదిద్దాలని కోరుతూ రెక్టిఫికేషన్ అప్పీల్ దాఖలు చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ పరిణామం వల్ల సంస్థ ఆర్థిక కార్యకలాపాలపై ఎలాంటి తక్షణ ప్రభావం ఉండబోదని స్పష్టం చేసింది.

# వదంతులకు కోహ్లీ ఫుల్‌స్టాప్




**హైదరాబాద్,** ఐపీఎల్ మధ్యలో లండన్‌కు ప్రత్యేక విమానం డిమాండ్ చేశాడనే వార్తలపై విరాట్ కోహ్లీ స్పందించాడు. ఈ ప్రచారాన్ని పూర్తిగా కొట్టిపారేస్తూ అవన్నీ వదంతులేనని స్పష్టం చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుతో ఐపీఎల్ సీజన్‌కు సిద్ధమవుతున్న కోహ్లీ, ప్రాక్టీస్ సెషన్‌లో సహచరులకు ఉత్సాహం నింపుతున్నాడు. ఈ సమయంలోనే మ్యాచ్‌ల మధ్యలో లండన్ వెళ్లేందుకు చార్టర్ విమానం కోరాడనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే ఈ వార్తలపై స్పందించిన కోహ్లీ తన సామాజిక మాధ్యమాల్లో నవ్వుతున్న గుర్తులు పెట్టి, ఇవన్నీ అబద్ధపు ప్రచారాలేనని స్పష్టం చేశాడు. తాను ఎలాంటి ప్రత్యేక విమానం కోరలేదని పరోక్షంగా తెలియజేశాడు. ఐపీఎల్‌లో చాలా ఏళ్లుగా అదే జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న కోహ్లీ, గత సీజన్‌లో జట్టును విజేతగా నిలిపిన తర్వాత ఈసారి మరింత కఠిన సవాళు ఎదురవుతాయని సహచరులను హెచ్చరించాడు ఇదిలా ఉండగా, రాబోయే సీజన్ ఆరంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరియు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఆఫ్రికాలో వరల్డ్ కప్ సందడి



**హైదరాబాద్,** క్రికెట్ ప్రపంచంలో అతిపెద్ద సమరమైన వన్డే ప్రపంచకప్ 2027కు రంగం సిద్ధమవుతోంది. ఈ మెగా టోర్నీని అంతర్జాతీయ క్రికెట్ మండలి ఇప్పటికే ఖరారు చేయగా, ఈసారి ప్రత్యేకతగా మూడు దేశాలు కలిసి ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఆఫ్రికా ఖండంలోని దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా ఈ టోర్నీని నిర్వహించనున్నాయి. 2003 తర్వాత మళ్లీ ఆఫ్రికా గడ్డపై ప్రపంచకప్ జరగడం ఇదే మొదటిసారి కావడం విశేషం. మొత్తం 14 జట్ల మధ్య జరిగే ఈ టోర్నీలో 54 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. వీటిలో ఎక్కువగా 44 మ్యాచ్‌లు దక్షిణాఫ్రికాలో జరగగా, మిగిలిన మ్యాచ్‌లు జింబాబ్వే, నమీబియాల్లో జరుగుతాయి. భారీ స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహించాల్సి ఉండటంతో రవాణా, వసతి సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ మూడు దేశాలను ఎంపిక చేశారు. అయితే ఆసక్తికర విషయం ఏమిటంటే, ఆతిథ్య దేశమైన నమీబియాకు నేరుగా టోర్నీలో చోటు దక్కలేదు. అంతర్జాతీయ క్రికెట్ మండలిలో పూర్తి సభ్యత్వం ఉన్న దక్షిణాఫ్రికా, జింబాబ్వేలకు మాత్రమే డైరెక్ట్ ఎంట్రీ లభించగా, అసోసియేట్ సభ్యురాలైన నమీబియా క్వాలిఫయర్ మ్యాచ్‌లు ఆడి అర్హత సాధించాల్సి ఉంటుంది. మరోవైపు నమీబియాలోని క్రికెట్ మైదానాల్లో ఫ్లడ్‌లైట్లు లేకపోవడం కూడా చర్చనీయాంశంగా మారింది. దీంతో అక్కడ జరిగే మ్యాచ్‌లు పగటిపూట మాత్రమే నిర్వహించే పరిస్థితి ఉంది. అయితే టోర్నీకి ఇంకా సమయం ఉండటంతో మౌలిక సదుపాయాలను మెరుగుపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ టోర్నీ ద్వారా ఆఫ్రికా దేశాల్లో క్రికెట్‌కు మరింత ప్రాచుర్యం లభించడంతో పాటు పర్యాటక రంగం, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా పెద్ద ఊతం లభిస్తుందని నిపుణులు భావిస్తున్నారు. మొత్తంగా 2027 ప్రపంచకప్ ఆఫ్రికా ఖండాన్ని క్రికెట్ జోష్‌తో ఊపేయనుంది.

# ఐపీఎల్‌లో బ్రేక్ చేయడం కష్టమైన రికార్డు ఇదే!




**హైదరాబాద్,** ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఎన్నో రికార్డులు నమోదయ్యాయి. అయితే వాటిలో కొన్ని ఇప్పటికీ చెక్కుచెదరకుండా నిలిచాయి. రాబోయే సీజన్‌లో వాటిలో చాలావరకు బద్దలయ్యే అవకాశమున్నా, ఒక రికార్డు మాత్రం అందనంత దూరంగా కనిపిస్తోంది. ఒకే సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డు విరాట్ కోహ్లీ పేరిట ఉంది. 2016లో అతడు చేసిన 973 పరుగులు ఇప్పటికీ ఎవరికీ అందని లక్ష్యంగా నిలిచాయి. ఈ రికార్డును బద్దలు కొట్టడం చాలా కష్టమని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక అత్యంత పిన్న వయసులో సెంచరీ చేసిన ఘనత వైభవ్ సూర్యవంశీ పేరిట ఉంది. కేవలం 14 ఏళ్లకే ఈ ఫీట్ సాధించడం వల్ల ఈ రికార్డు త్వరగా బద్దలయ్యే అవకాశం కనిపించడం లేదు. అత్యధిక వ్యక్తిగత స్కోరు విషయానికి వస్తే క్రిస్ గేల్ చేసిన 175 పరుగులు ఇప్పటికీ టాప్‌లో ఉన్నాయి. అయితే ప్రస్తుత బ్యాట్స్‌మెన్ దూకుడు చూస్తే ఈ రికార్డు సవాలు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఐపీఎల్‌లో అత్యధిక లక్ష్యాన్ని ఛేజ్ చేసిన ఘనత పంజాబ్ కింగ్స్ పేరిట ఉంది. 262 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేధించడం ఇప్పటికీ అరుదైన రికార్డు. కానీ నేటి బ్యాటింగ్ స్టైల్‌ను బట్టి చూస్తే ఇది కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అత్యల్ప స్కోరు విషయానికి వస్తే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేసిన 49 పరుగులు చెత్త రికార్డుగా నిలిచాయి. ఇది కూడా ఏ జట్టుకైనా చెడు రోజున బద్దలయ్యే అవకాశం ఉంది. ఒకే ఓవర్‌లో 37 పరుగులు నమోదైన రికార్డు కూడా ఐపీఎల్‌లో ఉంది. పవర్ హిట్టింగ్ పెరిగిన ఈ కాలంలో ఈ రికార్డు కూడా నిలవడం కష్టమేనని భావిస్తున్నారు. మొత్తంగా చూస్తే, ఈ ఆరు రికార్డుల్లో చాలా వరకూ ఐపీఎల్ 2026లో ప్రమాదంలో ఉన్నా, ఒకే సీజన్‌లో 973 పరుగుల రికార్డు మాత్రం ఇప్పటికీ 'అన్‌బ్రేకబుల్'గానే కనిపిస్తోంది.


# జీరోకి ఔట్ కాలేని యంగ్ స్టార్



**హైదరాబాద్,** ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్‌కు కౌంట్‌డౌన్ మొదలైన వేళ ఓ యువ ఆటగాడు తన అరుదైన రికార్డుతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇప్పటివరకు ఒక్కసారి కూడా సున్నా పరుగులకే ఔట్ కాకుండా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆటగాడు సాయి సుదర్శన్. కేవలం 24 ఏళ్ల వయస్సులోనే సుదర్శన్ తన స్థిరమైన బ్యాటింగ్‌తో క్రికెట్ ప్రపంచాన్ని ఆకట్టుకున్నాడు. చిన్న ఫార్మాట్‌లో సాధారణంగా ఆటగాళ్లు దూకుడుగా ఆడుతూ త్వరగా ఔట్ అవుతుంటారు. కానీ సుదర్శన్ మాత్రం ఓర్పుతో ఆడుతూ తన వికెట్‌ను కాపాడుకోవడం అతని ప్రత్యేకతగా మారింది. అతని బ్యాటింగ్‌లో సమతుల్యత స్పష్టంగా కనిపిస్తుంది. అవసరమైనప్పుడు వేగం పెంచుతూ, పరిస్థితులకు అనుగుణంగా ఆటను మార్చుకునే సామర్థ్యం అతడిలో ఉంది. ఫాస్ట్, స్పిన్ బౌలర్లను సమానంగా ఎదుర్కొంటూ కవర్ డ్రైవ్స్, పుల్ షాట్లు, బ్యాక్ ఫుట్ షాట్లతో ప్రేక్షకులను అలరిస్తున్నాడు. గత సీజన్‌లో అతడు అద్భుత ప్రదర్శన కనబరిచాడు. 15 మ్యాచ్‌ల్లో 759 పరుగులు చేసి తన స్థిరత్వాన్ని నిరూపించాడు. దాదాపు 50 సగటుతో ఆడడం అతని క్లాస్‌ను తెలియజేస్తోంది. జట్టుకు అవసరమైన సమయంలో బాధ్యత తీసుకోవడం, ఒత్తిడిలోనూ నిలకడగా ఆడడం సుదర్శన్ బలాలు. తక్కువ ధరకు జట్టులోకి వచ్చిన అతడు ఇప్పుడు కీలక ప్లేయర్‌గా ఎదిగాడు. సున్నా పరుగులకే ఔట్ కాకుండా ఇంతకాలం కెరీర్‌ను కొనసాగించడం చాలా అరుదైన విషయం. ఈ రికార్డు అతడిని ప్రత్యేకంగా నిలబెడుతోంది. రాబోయే సీజన్‌లో కూడా ఇదే ఫామ్ కొనసాగిస్తే, సుదర్శన్ పేరు ఐపీఎల్ చరిత్రలో మరింత బలంగా ముద్ర పడటం ఖాయం.

# 'పెద్ది' పాటలో

## ప్రత్యేక ఆకర్షణగా మృణాల్..?



**హైదరాబాద్,** మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం పెద్దిపై రోజురోజుకు అంచనాలు పెరుగుతున్నాయి. ఏప్రిల్ ముప్పై తేదీన విడుదలకు సిద్ధమవుతున్న ఈ సినిమాకు సంబంధించిన పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ముఖ్యంగా మిగిలి ఉన్న ప్రత్యేక గీతం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ప్రత్యేక పాట కోసం దర్శకుడు బుచ్చిబాబు సనా సరైన నటి ఎంపికపై కొంతకాలంగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మొదట ఈ పాటలో పలువురు నటీమణులను తీసుకోవాలనే ఆలోచన ఉన్నప్పటికీ, సమయం కొరత కారణంగా ఆ ప్రణాళికను విరమించుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ పాటలో చరణ్ సరసన నటించేందుకు మృణాల్ ఠాకూర్ను ఎంపిక చేసినట్లు టాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల మృణాల్ సామాజిక మాధ్యమాల్లో పంచుకున్న ఫోటోలు, ఆమె హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలిపిన పోస్టులు ఈ వార్తలకు మరింత బలం చేకూర్చాయి. ఆమె ఈ చిత్రంలోని పాట చిత్రీకరణ కోసం నగరానికి వచ్చినట్లు ప్రచారం వినిపిస్తోంది. ఇదే సమయంలో ఆమె అడివి శేష్తో కలిసి నటిస్తున్న డెకాయిట్ చిత్ర ప్రమోషన్ కార్యక్రమాలతో కూడా బిజీగా ఉంది. మరోవైపు ఈ ప్రత్యేక గీతంలో జాన్వీ కపూర్ కూడా కనిపించే అవకాశముందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మార్చి ఇరవైఏడు తేదీన రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి ప్రత్యేక అప్డేట్ వచ్చే అవకాశముందని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా సినిమా విడుదల వాయిదా పడుతుందనే ప్రచారాలను చిత్రబృందం ఇప్పటికే ఖండించింది. విదేశాల్లో ముందస్తు బుకింగ్స్ ప్రారంభానికి సన్నాహాలు జరుగుతుండగా, వ్యాపార ఒప్పందాలు కూడా పూర్తవుతున్నాయి. సంగీత దర్శకుడు ఏ ఆర్ రెహ్మాన్ అందుబాటులోకి రాగానే నేపథ్య సంగీత పనులు వేగవంతం కానున్నాయి. మొత్తంగా అన్ని పనులు ప్రణాళిక ప్రకారం సాగుతున్న నేపథ్యంలో 'పెద్ది' సినిమా నిర్ణయించిన తేదీకే విడుదల కానుందని స్పష్టంగా తెలుస్తోంది.

# రహస్యంతో రగులుతున్న బన్నీ సినిమా




**హైదరాబాద్,** సినిమా మీద అంచనాలను పెంచడంలో గోప్యత ఎంత కీలకమో మరోసారి స్పష్టమవుతోంది. ఈ విషయంలో ఒకప్పుడు దర్శకధీరుడు ఎస్ ఎస్ రాజమౌళి ప్రత్యేక గుర్తింపు పొందిన విషయం తెలిసిందే. తన సినిమాల సెట్స్ నుంచి చిన్న సమాచారం కూడా బయటకు రాకుండా కట్టుదిట్టమైన నియమాలు అమలు చేస్తూ, కథ, పాత్రల రూపాలు అన్నీ ప్రేక్షకులకు సర్‌ప్రైజ్‌గా ఉంచేవారు. అయితే ప్రస్తుతం మహేష్ బాబుతో రూపొందిస్తున్న 'వారణాసి' ప్రాజెక్ట్ విషయంలో రాజమౌళి తన పాత విధానంలో కొంత మార్పు చేసినట్లు కనిపిస్తోంది. గతంలోలా పూర్తిగా రహస్యంగా ఉంచకుండా, ఇప్పుడు సినిమా నిర్మాణానికి సంబంధించిన కొన్ని విషయాలు బయటకు రానిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరుగుతోంది. ఇదిలా ఉంటే మరోవైపు కోలీవుడ్ దర్శకుడు అట్లీ మాత్రం పూర్తిగా భిన్నమైన మార్గాన్ని ఎంచుకున్నాడు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్తో తెరకెక్కిస్తున్న తన భారీ ప్రాజెక్ట్ విషయంలో గోప్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన కథ, జానర్, పాత్రల రూపాలు, నటీనటుల వివరాలు వంటి ఏ అంశం కూడా ఇప్పటివరకు బయటకు రానీయకుండా చిత్రబృందం కట్టుదిట్టంగా వ్యవహరిస్తోంది. సినిమా ప్రారంభమై నెలలు గడిచినా ఒక్క అధికారిక ప్రకటన కూడా లేకపోవడం వల్ల ఈ ప్రాజెక్ట్‌పై ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. ప్రేక్షకులకు భారీ సర్‌ప్రైజ్ ఇవ్వాలనే ఉద్దేశంతోనే అట్లీ ఈ రహస్యాన్ని కాపాడుతున్నాడని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మొత్తంగా చూస్తే, ఒకప్పుడు గోప్యతకు మారుపేరుగా నిలిచిన రాజమౌళి ఇప్పుడు అప్‌డేట్స్‌తో ఆసక్తి పెంచుతుండగా, అట్లీ మాత్రం గోప్యతనే ఆయుధంగా మార్చుకుని అంచనాలను గరిష్ట స్థాయికి తీసుకెళ్తున్నాడు. ఈ రెండు విధానాల్లో ఏది బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకుంటుందో చూడాలి.

# విజయ్ రష్మిక దంపతులకు సునీల్ శుభాకాంక్షలు



**హైదరాబాద్,** టాలీవుడ్‌లో అత్యంత క్రేజ్ ఉన్న జంటగా గుర్తింపు పొందిన విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ఇటీవల వివాహ బంధంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఉదయ్‌పూర్‌లో అంగరంగ వైభవంగా జరిగిన ఈ పెళ్లి వేడుక అనంతరం ప్రస్తుతం ఈ కొత్త జంట హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రముఖ బాలీవుడ్ నటుడు, కమెడియన్ సునీల్ గ్రోవర్ వీరిని ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. థాయిలాండ్‌లో హనీమూన్ ముగించుకుని వచ్చిన ఈ జంటను కలిసి సునీల్ గ్రోవర్ హృదయపూర్వకంగా అభినందించినట్లు సమాచారం. వీరు ముగ్గురూ కలిసి దిగిన ఫోటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. పెళ్లి తర్వాత చిన్న విరామం తీసుకున్న ఈ జంట త్వరలోనే తిరిగి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో రూపొందుతున్న రణబాలి చిత్రంతో వీరు మళ్లీ వెండితెరపై అలరించడానికి సిద్ధమవుతున్నారు. మొత్తంగా, పెళ్లి అనంతరం కొత్త జీవితాన్ని ప్రారంభించిన విజయ్□రష్మిక జంటకు సినీ ప్రముఖులు, అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ ఉండటం విశేషం.

# నాని పాటతో గచ్చిబౌలి స్టేడియం హోరెత్తింది



**హైదరాబాద్,** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియం వేదికగా జరిగిన భారీ సంగీత కార్యక్రమంలో యువ సంచలన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ తన ప్రదర్శనతో ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. దాదాపు నాలుగు గంటల పాటు సాగిన ఈ ప్రత్యక్ష సంగీత వేడుక సంగీతాభిమానులకు మరపురాని అనుభూతిని అందించింది. తన ప్రత్యేక శైలిలో తెలుగు, తమిళ భాషల్లోని సూపర్ హిట్ పాటలను ఆలపిస్తూ స్టేడియం మొత్తం ఉత్సాహంతో కదిలించాడు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'ది ప్యారడైస్'లోని 'జడల్' పాట. ఈ పాటను అనిరుధ్ ప్రత్యక్షంగా ఆలపించగానే అభిమానులు కేరింతలతో స్టేడియాన్ని మారుమోగించారు. పాట మొత్తం సమయంలో ప్రేక్షకులు ఉత్సాహంతో ఊగిపోతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనిరుధ్ సంగీతం, నాని క్రేజ్ కలిసి ఈ పాటను కార్యక్రమానికి హైలైట్‌గా నిలిపాయి. ఈ సంగీత వేడుకకు టాలీవుడ్‌కు చెందిన పలువురు ప్రముఖులు కూడా హాజరయ్యారు. హీరో నాని తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి కార్యక్రమాన్ని ఆస్వాదించగా, సూపర్ స్టార్ మహేష్ బాబు కుమార్తె సితార ఘట్టమనేని కూడా సందడి చేసింది. వీరితో పాటు మరెన్నో సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని అనిరుధ్ ప్రత్యక్ష గానాన్ని ఆస్వాదించారు. ప్రస్తుతం ఈ సంగీత కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతూ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com